క్లుప్తంగా

మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

వీరపునాయునిపల్లె: గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మండల వైద్యాధికారి మహమ్మద్ తాహ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మండల అధ్యక్షుడు రఘునాథ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యం జగనన్న లక్ష్యం

చింతకొమ్మదిన్నె : గ్రామ స్వరాజ్యమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని కమలాపురం ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పెద్ద కాంపల్లి పంచాయతీ పరిధిలో గల సచివాలయ కార్యాలయంతో పాటు వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌ను ఆయన ప్రారంభించారు. మండల కో కన్వీనర్ కళా యాదవ్, మాజీ మండల కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఏపీ ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణయ్య సర్పంచ్ మల్లికార్జున యాదవ్, 17వ డివిజన్ కార్పొరేటర్ చంద్రహాసరెడ్డి, ఎంపీటీసీ నారే నాగరాజు పాల్గొన్నారు

సంక్షేమానికి చిరునామా

ఎర్రగుంట్ల : సంక్షేమ పాలనకు కేరాఫ్ అడ్రస్‌గా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి రాష్ట్రంలో ఆయన ప్రవేశ పెట్టిన పథకాలే అందుకు నిదర్శనమని జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టరు మూలె సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం యర్రగుంట్ల పట్టణంలోని 11వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ ఎం హర్షవర్ధన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ పెన్నారషీద్‌తో కలసి నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న పథకాలను వివరించారు. మున్సిపల్ చైర్మన్ ఎం హర్షవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్ పెన్నారషీద్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అభినందన ర్యాలీ

వీరపునాయునిపల్లె : వీరపునాయునిపల్లెలోని సంగమేశ్వర విద్యార్థులు గురువారం పాఠశాల వద్ద నుంచి మూడు రోడ్ల కూడలి వరకు అభినందన ర్యాలీ నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేయడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

నేడు వైద్య నిపుణుల రాక

పులివెందుల : పట్టణంలోని భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(ఇసీ గంగిరెడ్డి ఆసుపత్రి)లో శుక్రవారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ప్రముఖ చర్మ వ్యాధుల వైద్య నిపుణురాలు డాక్టర్ ఎస్.సౌజన్య, చెవి, ముక్కు, గొంతు వ్యాధుల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు వడ్లతల ప్రతాప్‌రెడ్డి హాజరై ఆయా సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. వివరాలకు 9963170177, 08568286189 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

సీఎం పర్యటనా ప్రాంతాల పరిశీలన

సింహాద్రిపురం : మండల కేంద్రమైన సింహాద్రిపురంలో జరిగిన అభివృద్ధి పనులతో పాటు ప్రభుత్వ కార్యాలయ భవనాల ప్రారంభానికి ఈనెల 24న వస్తున్న సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటనా ఏర్పాట్లను జెడ్పీ సీఈఓ సుధాకర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సీఎం పర్యటనా ఏర్పాట్ల గురించి డిప్యూటీ సీఈఓ రమణారెడ్డితో సమీక్షించారు. కార్యక్రమంలో డీఎల్‌డీడీఓ సురేంద్ర, ఎంపీడీఓ కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి

వేంపల్లె : వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా కార్యదర్శిగా వేంపల్లె పట్టణానికి చెందిన వార్డు మెంబర్ పసుపులేటి శ్రీకళ నియమితులయ్యారు. ఈ సందర్భంగా శ్రీకళ మాట్లాడుతూ రానున్న కాలంలో మరింత కష్టపడి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రచార కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు శ్రమిస్తానని పేర్కొన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక

సింహాద్రిపురం : మండల పరిధిలోని కోవరం గుంటపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి చెకుముకి పోటీలకు ఎంపికైనట్లు జేవీవీ మండల కన్వీనర్ సూర్యచంద్రారెడ్డి తెలిపారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి చెకుముకి పోటీలలో కోవరంగుంటపల్లె జెడ్పీ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి జిల్లాస్థాయి చెకుముకి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు మెమెంటోలను అందించారు.

జిల్లా స్థాయి స్పోర్ట్స్‌లో ప్రతిభ

సింహాద్రిపురం : జిల్లాస్థాయి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ టోర్నమెంట్‌లో సింహాద్రిపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపల్ తాతాజీ పేర్కొన్నారు. వాలీబాల్, కబడ్డీ, ట్రిపుల్ జంప్, హైజంప్, షాట్‌పుట్, డిస్కర్ త్రో, జావెలిన్ త్రో పోటీలలో తమ కళాశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలతోపాటు విన్నర్స్, రన్నర్స్‌గా నిలిచారు. ప్రతిభ చూపిన విద్యార్థులు జనవరి 4 నుంచి 6వరకు జరిగే రాష్ట్రస్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొంటారన్నారు. ప్రిన్సిపల్ విద్యార్థులను అభినందించారు.

ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు



పులివెందుల రూరల్: విద్యార్థులకు సిల్వర్ వాటర్ బాటిళ్లను అందిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, తదితరులు



పులివెందుల: గోటూరు గ్రామస్తులకు రూ.50వేల డబ్బును అందిస్తున్న ఎంపీ అవినాష్‌రెడ్డి, తదితరులు



సింహాద్రిపురం : విద్యార్థులకు సిల్వర్ వాటర్ బాటిళ్లను అందిస్తున్న శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు

పులివెందుల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా పట్టణంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, వైస్ చైర్మన్ సర్వోత్తమరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యార్డు చైర్మన్ చిన్నప్ప గోటూరు గ్రామంలో రామాలయ నిర్మాణానికి రూ.50వేలను ఎంపీ చేతులమీదుగా అందించారు.

విద్యార్థులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

భాకరాపురంలో గల ప్రభుత్వ బాలికల సంక్షేమ హాస్టల్‌లో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డి.రుక్మిణీదేవి విద్యార్థినులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కౌన్సిలర్ శైలజ, ఏఎస్‌డబ్ల్యూ ప్రసాద్, హాస్టల్ వార్డెన్లు లక్ష్మీ శైలజ, నాగేశ్వరమ్మ పాల్గొన్నారు.

ఘనంగా సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

పులివెందుల రూరల్: పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లెలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి కేక్ కట్ చేశారు. గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు అచ్చుగుట్ల భాస్కర్‌రెడ్డి, డిష్ వెంకటరెడ్డి, రామ మల్లేశ్వరరెడ్డి, బలరామిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

పులివెందుల టౌన్ : పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డిల ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేసి సిబ్బందికి పంచిపెట్టారు. సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, సచివాలయ అడ్మిన్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు. శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘ కార్యాలయంలో ఆ సంఘ అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. స్థానిక వెంకటప్ప ఇంగ్లీషు మీడియం స్కూలులో యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యార్థులందరూ హ్యాపీ బర్త్‌డే జగన్ సార్ అంటూ అక్షర మాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక పూలంగళ్ల వద్ద పూల మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక బీఎస్ఎన్ఎల్ ఆఫీస్ వద్ద, మారుతి హాలు రోడ్డులోని జువ్వి చెట్టు వద్ద ఆర్ఎంపీ డాక్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. మారుతి హాలు రోడ్డులోని తన షాపు వద్ద వైఎస్సార్‌సీపీ రాష్ట్ర వాణిజ్య విభాగపు ప్రధాన కార్యదర్శి సోపాల వీరా కేక్‌ను కట్ చేశారు. జెండామానువీధిలో సీఎం వైఎస్ జగన్ జన్మదిన కేక్ కట్ చేశారు.

ఘనంగా సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

వేముల : మండలంలోని బెస్తవారిపల్లె గ్రామంలో వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు లింగాల ఉషారాణి కేక్ కట్ చేశారు. ఎంపీటీసీ బాబ్‌జాన్, సర్పంచ్ నిర్మల పాల్గొన్నారు.

ఎస్ఎంఎస్ కంపెనీలో..స్థానిక యురేనియం ప్రాజెక్టు పరిధిలో గల ఎస్ఎంఎస్ కంపెనీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఎస్ఎంఎస్ కంపెనీ కార్మికులు, అధికారులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎంఎస్ కంపెనీ చీఫ్ సెక్రటరీ ఆఫీసర్ ఖలీల్ సాదాగర్, ఎస్ఎంఎస్ కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

సింహాద్రిపురం : మండల కేంద్రమైన సింహాద్రిపురంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లో విద్యార్థులకు సిల్వర్ వాటర్ బాటిళ్లను పంపిణీ చేయడంతోపాటు ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే బిదినంచర్ల పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో జెడ్పీటీసీ ఝాన్సీరాణి జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కొత్తపల్లె ఉన్నత పాఠశాలలో కూడా వేడుకలు జరిగాయి. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వి.రామ్మోహన్‌రెడ్డి, నెడ్‌క్యాప్ రాష్ట్ర డైరెక్టర్ కిశోర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు రాజగోపాల్‌రెడ్డి, జి.మల్లికార్జునరెడ్డి, బీఎస్ బ్రహ్మానందరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ద్వారకనాథరెడ్డి, నీలవర్ధన్‌రెడ్డి, మధురెడ్డి, శేఖర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సురేష్, శంకర్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, కుమార్‌రెడ్డి, చెన్నకేశవరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, వినోద్‌రెడ్డి, మైనార్టీ నాయకులు బషీర్, ఎంపీటీసీ జాఫర్, మహమ్మద్, ముజాఫర్, నజీర్, షబ్బీర్, హాజీవల్లి, గౌస్, ఎస్సీ నాయకులు సర్పంచ్ రామ్మోహన్, గంగాధర, భాస్కర్, ప్రసాద్, మహేష్ పాల్గొన్నారు.

వేంపల్లె : సీఎం వైఎస్ జగన్ పుట్టిన రోజు సందర్భంగా స్థానిక గండి రోడ్డులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మాజీ జెడ్పీటీసీ, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ షబ్బీర్‌వల్లి, హజ్‌హౌస రాష్ట్ర డైరెక్టర్ మునీర్ బాషా బారీ కేక్‌లు కట్ చేశారు. సర్పంచ్ ఆర్.శ్రీను ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు 10వ తరగతి స్టడీ మెటీరియల్స్‌ను పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఇన్‌ఛార్జి హెచ్ఎం శ్రీనివాసులు ఆధ్వర్యంలో పాయసం పంపిణీ చేశారు. అలాగే వార్డు మెంబర్ బండల షకూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కేక్‌ను కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. కుమ్మరాంపల్లె మాజీ సర్పంచ్ రామాంజనేయరెడ్డి ఆధ్వర్యంలో ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. తాళ్లపల్లెలో బీసీ విభాగపు జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర యాదవ్ కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. వేంపల్లె జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుళరెడ్డి, ఎంపీపీ పాల్గొన్నారు.

చక్రాయపేట : చక్రాయపేట మండలంలో మండల ఇన్‌చార్జ్ వైఎస్ కొండారెడ్డి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవీ బాలకృష్ణ,జెడ్పీటీసీ సభ్యుడు



సింహాద్రిపురం : బిదినంచర్ల పాఠశాలలో కేక్ కట్ చేస్తున్న జెడ్పీటీసీ తదితరులు



పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో కేక్ తినిపించుకుంటున్న మనోహర్‌రెడ్డి, తదితరులు

శివప్రసాదరెడ్డి, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రసాదరావు, సురభి, మహదేవపల్లె సర్పంచ్‌లు రమణమ్మ, శ్రీనివాసులు, మండల ఉపాధ్యక్షుడు వేదమూర్తి,ఎంపీటీసీ సభ్యుడు మోహన్ రెడ్డి, కొండారెడ్డి పాల్గొన్నారు. మహదేవపల్లె దళితవాడలో రామాలయానికి జెడ్పీటీసీ సభ్యుడు రు.50,116లు విరాళం అందజేశారు.



చక్రాయపేట: నాగలగుట్టపల్లె జడ్పీహైస్కూల్ వద్ద చిన్నారికి కేకు తినిపిస్తున్న వైఎస్ కొండారెడ్డి



వేంపల్లె: సీఎం వైఎస్ జగన్ జన్మదిన కేక్‌ను కట్ చేస్తున్న జెడ్పీటీసీ, మండల కన్వీనర్, తదితరులు



వేముల: బెస్తవారిపల్లెలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఉషారాణి



వేముల: ఎస్ఎంఎస్ కంపెనీలో రక్తదానం చేస్తున్న కార్మికులు



పులివెందుల: విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తున్న మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రుక్మిణీదేవి

కమలాపురం నియోజకవర్గంలో..



కమలాపురం ఛాత్రాలయ విద్యార్థులకు అల్పాహారం వడ్డిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి

కమలాపురం : అవినీతి రహిత పాలన అందించిన మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరో సారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక ఎయిమ్ ఫర్ సేవ ఛాత్రాలయంలో జడ్పీటీసీ సుమిత్రా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను ఎమ్మెల్యే ఛాత్రాలయ విద్యార్థులతో కలసి కట్ చేశారు. నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రసాద్‌రెడ్డి ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఆ పార్టీ నాయకులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, సుబ్బారెడ్డి, సీఎస్ నారాయణరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఎస్‌సీ పుల్లారెడ్డి, చెన్నకేశవ రెడ్డి, మహ్మద్ సాదిక్, ఆర్‌పీఎస్ఆర్, జగన్ మోహన్ రెడ్డి, క్రిష్టారెడ్డి, రాజారెడ్డి, పాల్గొన్నారు.

పెండ్లిమర్రి : పెండ్లిమర్రి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రారెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.

పంట పొలాల్లో సీఎం బర్త్‌డే

కమలాపురం : మండల పరిధిలోని జె.కొత్తపల్లెకు చెందిన వ్యవసాయ కూలీలు తాము పని చేస్తున్న పంట పొలాల్లోనే సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని అభిమానంగా జరుపుకున్నారు. రైతు పీసీ గంగిరెడ్డి కేక్ తెచ్చి ఇవ్వడంతో వారు పంట పొలాల్లోనే కేక్ కట్ చేసి సీఎం జగన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.



పెండ్లిమర్రి కస్తూర్బా పాఠశాలలో కేక్ కట్ చేస్తున్న వైఎస్ఆర్‌సీపీ నాయకులు



వీరపునాయునిపల్లె పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న వీరప్రతాప్‌రెడ్డి, రఘునాథ రెడ్డి

ఘనంగా జన్మదిన వేడుకలు

వీరపునాయునిపల్లె: మండల కేంద్రంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం మండల అధ్యక్షుడు రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీ రాఘవ యాదవ్ పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నె: మండలంలోని జె.కొత్తపల్లిలో గల ప్రభుత్వ పాఠశాలలో మండల కో కన్వీనర్ కళా యాదవ్, సర్పంచ్ మల్లికార్జున యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీకే దిన్నె జెడ్పీటీసీ పి. నరేన్ రామాంజులు రెడ్డి హాజరయ్యారు. హెచ్ఎం సురేష్, ఎంఈఓ- 2 శుభ రత్న పాల్గొన్నారు.



చెన్నూరు: సీఎం జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న సీకేదిన్నె జెడ్పీటీసీ పి. నరేన్ రామాంజులురెడ్డి

చెన్నూరు : చెన్నూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. చెన్నూరు సామాజిక ఆరోగ్య కార్యకర్త కేంద్రంలో రోగులకు పండ్లు పంచారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెడబల్లె గణేష్ రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్ రెడ్డి, గణేష్ రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, వైఎస్ఆర్సిపి టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, మైనార్టీ నాయకులు అన్వర్, సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు. యాచకులకు అటవీశాఖ డైరెక్టర్ శ్రీలక్ష్మి, వైఎస్ఆర్సిపి నాయకురాలు చైతన్య బట్టలు పంపిణీ చేశారు

జమ్మలమడుగు నియోజకవర్గంలో..

ఎర్రగుంట్ల: ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఎం హర్షవర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్యల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. జెడ్పీ పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

రాష్ట్రాభివృద్ధి జగన్‌తోనే సాధ్యం

జమ్మలమడుగు రూరల్ (మైలవరం): రాష్ట్రాభివృద్ధి జరగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యం అవుతుందని మైలవరం మండల ఎంపీపీ చేరెడ్డి సావిత్రి అన్నారు. గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మైలవరంలోని డాడీ ఫౌండేషన్‌లో జగన్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

ఘనంగా సీఎం పుట్టిన రోజు వేడుకలు

జమ్మలమడుగు: పట్టణంలో గురువారం ఉదయం స్థానిక ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు ,బ్రెడ్లు పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ, హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ విజయలక్ష్మీ, మల్కిరెడ్డి హనుమంతరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్ పాల్గొన్నారు.

అన్నదానం.. వైఎస్సార్‌సీపీ నాయకుడు హృషి కేశవరెడ్డి ఆధ్వర్యంలో కేక్‌ను తయారు చేసి ఎమ్మెల్యే చేతుల మీదుగా కట్ చేయించారు. ఆసుపత్రిలోని రోగులకు కేక్‌తోపాటు బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం పాత బస్టాండ్‌లోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో రెండువేల మందికి పైగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ఏ. ఆగస్టీన్ రాజు, వినయ్‌కుమార్‌రెడ్డి, వేణు, బడిగించల చంద్రమౌళి, మార్బల్ శ్రీను పాల్గొన్నారు. హనుమంతరెడ్డి ఆధ్వర్యంలో ఆసుపత్రిలోని పండ్లు పంపిణీ చేశారు.

ముద్దనూరు: వైఎస్సార్‌సీపీ శ్రేణులు స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద వైఎస్ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డి కేక్ కట్ చేశారు. రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి. నవజ్యోత్‌రెడ్డి పాల్గొన్నారు.

కొండాపురం :కొండాపురం, తాళ్లప్రొద్దుటూరు జెడ్పీ ఉన్నతపాఠశాలలో, యనమలచింతల, కె.సుగుమంచిపల్లె పలు గ్రామాలల్లో కేక్ లు కట్ చేసి విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. చింతా రాజారెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జమ్మలమడుగు: భారీ కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



ఎర్రగుంట్ల: సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ తదితరులు

బంగారు భవితకు బాటలు

చక్రాయపేట : విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని చక్రాయపేట మండల ఇన్‌చార్జ్ వైఎస్ కొండారెడ్డి పేర్కొన్నారు.నాగలగుట్టపల్లె,మహదేవపల్లె,చక్రాయపేట జడ్పీ ఉన్నత పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న బైజూస్ ట్యాబులను ఆయన పంపిణీ చేశారు. ఎంపీపీ మాధవీ బాలకృష్ణ,జడ్పీటీసీ సభ్యుడు శివప్రసాదరెడ్డి,బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ప్రసాదరావు,మండల ఉపాధ్యక్షుడు వేదమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పులివెందుల టౌన్: స్థానిక భాకరాపురంలోని శ్రీవెంకటప్ప మెమోరియల్ ఇంగ్లీషు మీడియం స్కూలు, సత్రంబడి ఉన్నత పాఠశాలలకు చెందిన 8వ తరగతి విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ గంగాధరరెడ్డి హాజరై విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఆయా పాఠశాలల హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉన్నత విద్యను అందించడమే ధ్యేయం

వేముల : ప్రతి పేదవాడికి ఉన్నత విద్యను అందించడమే ప్రభుత్వ ధ్యేయమని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, ఎంపీపీ చల్లా గంగాదేవి, జెడ్పీటీసీ కె.వెంకట బయపురెడ్డి పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రభుత్వం అందించిన ట్యాబ్‌లతో పాటు, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సొంత నిధులతో సమకూర్చిన సిల్వర్ వాటర్ బాటిళ్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. హెచ్ఎం నాగిరెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ మస్తాన్ బాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగప్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్యాబ్‌లు, వాటర్ బాటిళ్ల పంపిణీ

తొండూరు : మండల పరిధిలోని తొండూరులో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అందించిన సిల్వర్ వాటర్ బాటిళ్లను, ప్రభుత్వం అందించిన ట్యాబ్‌లను అగడూరు ఎంపీటీసీ శివశంకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ విశ్వనాథ రెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డిలు అందించారు. జనార్ధన్‌రెడ్డి, మునెయ్య పాల్గొన్నారు.

ఘనంగా సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు



లింగాల: విద్యార్థులకు ట్యాబ్‌లు, స్టీల్ వాటర్ బాటిళ్లను అందిస్తున్న ఎంపీపీ రమాదేవి

లింగాల : మండల కేంద్రమైన లింగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో గురువారం ఎంపీపీ అలవలపాటి రమాదేవి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బైజూస్ యాప్‌తోకూడిన రూ.35వేలు విలువ చేసే ట్యాబ్‌లను అందించారు. అనంతరం ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి విద్యార్థులకు అందించిన స్టీల్ వాటర్ బాటిళ్లను విద్యార్థులకు అందించారు. వైఎస్సార్‌సీపీ మండల నాయకులు బాబు రెడ్డి, మల్లికార్జునరెడ్డి, వైఎస్సార్‌సీపీ కడప పార్లమెంటరీ కన్వీనర్లు సారెడ్డి చంద్రశేఖరరెడ్డి, జగన్‌మోహన్ రెడ్డి, మండల యూత్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి, గండి క్షేత్ర కమిటీ మెంబర్ అంకాల్‌రెడ్డి, ఇన్‌చార్జి హెచ్ఎం శోభారాణి, వైఎస్సార్‌సీపీ నాయకులు మల్లికేశ్వర రెడ్డి, నాగచంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, నిమ్మకాల రంగయ్య తదితరులు పాల్గొన్నారు.



జమ్మలమడుగు: ట్యాబ్‌లు అందుకున్న విద్యార్థులతో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, చైర్‌పర్సన్

విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

పెండ్లిమర్రి : ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదివి, ఉజ్వల భవిష్యత్ పొందాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రారెడ్డి అన్నారు. పెండ్లిమర్రి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో గురువారం విద్యార్థినిలకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. గంగనపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సీఎం జగన్ జన్మదినం సందర్భంగా విద్యార్థులు గ్రామంలో థాంక్యూ జగన్ మామయ్య అంటూ ర్యాలీ చేపట్టారు.

బంగారు భవితకు బాటలు

జమ్మలమడుగు: విద్యార్థులు తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని పతంగే రామన్నరావు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ చేశారు. చైర్‌పర్సన్‌వేల్పుల శివమ్మ, సింగరయ్య, కౌన్సిలర్లు పోచిరెడ్డి,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



వేముల: విద్యార్థులకు ట్యాబ్‌లు, సిల్వర్ వాటర్ బాటిళ్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీలు

చెన్నూరు : మండలంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు. మండల ప్రజా పరిషత్ చైర్మన్ సురేష్ యాదవ్, చెన్నూర్ కన్వీనర్ జీఎన్ భాస్కర్ రెడ్డి, హెచ్ఎంలు పాల్గొన్నారు.

ముద్దనూరు: స్థానిక జెడ్పీ బాలికోన్నతపాఠశాలలో విద్యార్థినులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. విద్యాశాఖాధికారులు సుబ్బారావు,నాగేశ్వరరావు నాయక్,మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు 'చెకుముకి'

పెండ్లిమర్రి : పాఠశాల స్థాయిలో విద్యార్థుల ప్రతిభ గుర్తించేందుకే చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ సుజాత అన్నారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో గురువారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

వేముల : మండలంలోని వేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం జరిగిన మండస్థాయి చెకుముకి పోటీలలో గొల్లలగూడూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు మహేశ్వరి, జాహ్నవి, హేమలతలు మొదటిస్థానంలో నిలిచినట్లు జేవీవీ జిల్లా కార్యవర్గ సభ్యులు గంగాధరరెడ్డి తెలిపారు. అలాగే వేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ విద్యార్థినులు తృతీయస్థానంలో నిలిచినట్లు ఆయన తెలిపారు.

చక్రాయపేట: విద్యార్థుల్లో ఉన్న శాస్త్రీయ అవగాహన,సృజనాత్మకత,సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించేందుకే చెకుముకి టాలెంట్ టెస్టులను జనవిజ్ఞాన వేదిక కృషి చేస్తోందని జేవీవీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొన్నతోట గంగాధరరెడ్డి పేర్కొన్నారు.గురువారం చక్రాయపేట జెడ్పీహైస్కూల్లో చెకుముకి టాలెంట్ టెస్టును విద్యార్థులకు నిర్వహించారు. విజేతలు బహుమతులను అందజేశారు. ఎంఈఓ రామచంద్రారెడ్డి, హెచ్ఎం పాల్గొన్నారు.

వైఎస్సార్ సిద్ధాంతాల అమలుకు జగనన్న కృషి

పులివెందుల: దివంగత సీఎం వైఎస్సార్ సిద్ధాంతాల అమలుకే సీఎం వైఎస్ జగనన్న కృషి చేస్తున్నారని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక భాకరాపురంలోని వైఎస్సార్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి రక్తదానం చేశారు. అలాగే రక్తదానం చేస్తున్న రక్తదాతలందరినీ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల కాలంలో రాష్ట్రంలో జగనన్న పాలనలో రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉన్నారన్నారు. అనంతరం ఆయన కౌన్సిలర్ కోడి రమణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను వైఎస్ మనోహర్‌రెడ్డితో కలిసి ఆయన కట్ చేశారు. అంతకముందు మెగా రక్తదాన శిబిరాన్ని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో 592మంది రక్తదానం చేశారని బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు తెలిపారు.

విద్యార్థులకు వితరణ

కౌన్సిలర్ కోడి రమణ పట్టణంలోని వైఎస్ వెంకటరెడ్డి మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు విద్యాసామగ్రి కోసం అవసరమైన రూ.60వేల డబ్బులను ఎంపీ చేతులమీదుగా విద్యార్థులకు అందించారు.

వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ

తొండూరు : తొండూరు మండల అధ్యక్షుడు భూమిరెడ్డి రవీంద్రారెడ్డి కుమార్తె వివాహ వేడుకలకు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. పులివెందులలోని కదిరి రోడ్డులో ఉన్న ఎస్‌సీఎస్ఆర్ కళ్యాణ మండపంలో నూతన వధూవరులైన అపర్ణ, రుషేంద్రారెడ్డిలను ఆశీర్వదించారు. పలువురు నేతలు పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, తదితరులు